క్లుప్తంగా

పీఎం కిసాన్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

అశ్వారావుపేటరూరల్: ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి(పీఎం కిసాన్) పథకంలో భాగంగా రైతులకు ఏడాది మూడు దఫాలుగా రూ.2 వేల చొప్పున బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేస్తారని, ఈ పథకానికి అర్హులైన రైతులు తక్షణమే దరఖాస్తులు చేసుకోవాలని అశ్వారావుపేట ఏడీఏ రవికుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ పథకానికి కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులకూ కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అర్హులైన రైతులు మీ సేవా కేంద్రాల్లో పాత, కొత్త పట్టాదారు పుస్తకాన్ని అప్‌లోడ్ చేయించి స్వయంగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

పంట అవశేషాలు కాల్చొద్దు..

చంద్రుగొండ : పంటల అవశేషాలను కాల్చొద్దని ఏడీఏ రవికుమార్ సూచించారు. చంద్రుగొండ మండలంలో పర్యటించి అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. అవశేషాలను కాల్చే రైతులకు స్థానికసంస్థలు రూ. 5 వేల వరకు జరిమానా విధించవచ్చన్నారు.

ఆర్థికసాయం

భద్రాచలంఅర్బన్: నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం యువతి వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్థికసాయం అందించింది. చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్హాన్, జమాలుద్దీన్ ముస్లీం దంపతుల కుమార్తె వివాహానికి క్లబ్ రూ.18,000 సాయం ప్రకటించగా ఈ మేరకు శుక్రవారం భద్రాచలంలో సభ్యులు యువతి తల్లికి నగదును అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు దారా బాలాజీ, కార్యదర్శి నూకల విద్యాసాగర్, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ బాలయోగి, సభ్యులు బందు నరసింహారావు, వెంకటస్వామి, రజిని పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుడికి..

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాకలో గీత కార్మికుడు కుటుంబానికి గీత కార్మిక సంఘం నాయకులు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. సంఘం సభ్యులు పర్శబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.

31 నుండి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఈనెల 31 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31న మత్స్యావతార అలంకారంతో ప్రారంభమై జనవరి 8 వరకు దశావతార అలంకారణలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారన్నారు.9, 10 తేదీల్లో తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నిర్వహించబడతాయని తెలిపారు.

ఉపాధి హామీ గ్రామసభలు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని రెడ్డిగూడెం, కొత్త మామిళ్లవారిగూడెం, కేశప్పగూడెం, దిబ్బగూడెం గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, కూలీల వేతనాలతోపాటు ఇతర అంశాలపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఏపీఓ రామచంద్రారావు మాట్లాడుతూ.. ఈ తనిఖీల్లో అవకతవకలు జరిగినట్లు క్షేత్ర స్థాయి సిబ్బంది గుర్తించారని, వాటిపై ఈ నెల 11న మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించే సభలో వెల్లడించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

సమాజ సేవ చేయాలి



మొక్క నాటుతున్న విద్యార్థులు

అశ్వారావుపేటరూరల్: విద్యార్థులు చదువుతోపాటు సమాజానికి సేవ చేయడం బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు కావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పరిసరాలను పరిశుభ్రం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్థానిక వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంప్రసాద్ యూనిట్ ప్రాధాన్యత, సేవల గురించి వివరించారు. కళాశాల ఏజీఎంఓ అరవింద్, రిటైర్డ్ ఉద్యోగి యూఎస్ ప్రకాశ్‌రావు, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

ప్రత్యేక ప్రోత్సాహక నగదు అందించాలి

మణుగూరు రూరల్: కోల్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు, క్లీనర్లకు ప్రత్యేక ప్రోత్సాహక నగదును అందించాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో పీకే ఓసీ సంక్షేమ అధికారి ఓంకారి బాపునకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ... కోల్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు, క్లీనర్లకు సదరు కాంట్రాక్టర్ ప్రత్యేక ప్రోత్సాహకాన్ని చెల్లించకుండానే చెల్లించినట్లు, ఎవరైనా ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారన్నారు. వేణు, నాగేశ్వరరావు, వై.నాగరాజు, దుర్గారావు, కృష్ణ, జంపయ్య, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాకుల చెట్టు.. చూడటానికి అందంగా కనిపించే ఈ చెట్టును సప్తపర్ణి, డెవిల్ ట్రీ అని పిలుస్తుంటారు. వీటి నుంచి చాలా ప్రమాదకరమైన విషవాయువు వెలువడుతుంది. ప్రాణవాయువును ఇవ్వాల్సిన పచ్చని చెట్లు విషం చిమ్మడం ఏంటని అనుకుంటున్నారా.. చాలా చెట్లు మానవాళికి మేలు చేసినా కొన్ని మాత్రం హానీ కూడా చేస్తుంటాయి. ఈ జాబితాలో ఉన్న వృక్షాలే ఏడాకుల చెట్లు, అల్‌నియా స్కాలరిస్ అనే శాస్త్రీయ నామంతో పిలువబడే ఈ చెట్లు మనుషులకు ఎంతో హానీ చేస్తాయని పలువురు నిపుణులు, వైద్యులు, శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



ఆరోగ్యానికి డెవిల్‌గా..

వ్యాధులకు కారణమవుతున్న ఏడాకుల చెట్లు

- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు
- తక్షణం తొలగించాలని డిమాండ్



కరకట్ట ప్రాంతంలో పెరిగిన ఏడాకుల చెట్లు



సారపాక వెళ్లే దారిలో..

భద్రాచలంఅర్బన్: పట్టణంలో పలు ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన ఏడాకుల చెట్లు విషవాయువులు చిమ్ముతున్నాయి. దీని పుప్పొడి రేణువులు మానవాళికి ప్రమాదకరమని, శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా, అలర్జీ వంటివి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రోగాల బారిన పడేసి ఈ వృక్షాలను తొలగించాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదని పలు కాలనీల వాసులు వాపోతున్నారు. ఇది పలు పరిశోధనల్లో కూడా నిజమైంది. చెట్ల, పూత, పువ్వుల నుంచి వచ్చే వాసన పీల్చడం వల్ల తల నొప్పి, అలర్జీ, బ్రాంకైంటిస్, అస్తమా వంటి పలు వ్యాధులు సంక్రమించడానికి అవకాశం ఉంటుంది. పలు నగరాలు ఈ చెట్లను పూర్తిగా నిషేధించాయి. కాగా భద్రాచలంలో మాత్రం ఈ వృక్షాలు చాలా చోట్ల ఉండి ప్రజలకు ప్రాణాంతకంగా మారాయి. అనారోగ్యానికి గురిచేసి ఏడాకుల చెట్లపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషవృక్షాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు

కరకట్ట ప్రాంతంలో అధికం..

భద్రాచలం కరకట్ట ప్రాంతంతో పాటు చాలా ప్రాంతాల్లో ఏడాకుల చెట్లు ఏపుగా పెరిగి ప్రమాదకరమైన వాసన వెదజల్లుతున్నాయి. ముఖ్యంగా గోదావరి కరకట్ట ప్రాంతంతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఈ చెట్లతో హానీ జరుగుతోందని ప్రజలు వాపోతున్నారు. ఇంకో విషయం ఏంటంటే హరితహరంలో భాగంగా నాటిన చెట్లు కావడం విశేషం. ఏపుగా పెరిగి పూత వేసి, అందమైన పుష్పాలతో విషవాయువులు వెదజల్లుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఏడాకుల చెట్లను తక్షణం తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. అయితే, ఈ విషయం తెలియక చాలా మంది ఈ చెట్లకు పూస్తున్న పూలను తెంపుకుని వారి వారి ఇళ్లలో పెంచుతుండడం గమనార్హం. ఇలా చేసిన వారిలో అనేక మంది అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.

ఊపిరి పీల్చుకోలేకపోతున్నాం..



ఈ చెట్ల నుంచి వచ్చే వాసన వల్ల కొన్ని సార్లు ఊపిరి పీల్చుకోలేకపోతున్నాం. పూలు, పూత వీటి నుంచి వచ్చే వాసనతో తీవ్రమైన తలనొప్పి, బాగా నీరసంగా అయి అనారోగ్యంకు గురయ్యాను. కాబట్టి అధికారులు స్పందించి వెంటనే అధికారులు ఈ చెట్లను తొలగించి ప్రజలకు ఆరోగ్యాన్ని ఇచ్చే మొక్కలు నాటాలి.

– మారం సుమలతరెడ్డి, భద్రాచలం

చెట్లను తొలగించాలి



ఏడాకుల చెట్లు బాగా పెరిగిపోయాయి. చెట్ల పూత నుంచి వచ్చే వాసన పీల్చడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారు. వీటి వల్ల లేని జబ్బులు కూడా వచ్చేలా ఉన్నాయి. కరకట్ట ప్రాంతంలో ఏడాకుల చెట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. రోజు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వెళ్తున్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం లేకపోలేదు.

– రాజు, రాజీవ్‌నగర్, భద్రాచలం

వివరాల నమోదు పకడ్బందీగా చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

దుమ్ముగూడెం: డేటా ఎంట్రీలో పొరపాటు లేకుండా వివరాలను నమోదు చేయాలని భద్రాచలం ఆర్డీఓ దామోదర్ మండల అధికారులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ హాల్‌లో జరుగుతున్న ఇంటింటి సర్వే డేటాఎంట్రీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంట్రీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొరపాటుకు తావు లేకుండా ప్రజల వివరాలను నిశితంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంఈఓ సున్నం సమ్మయ్య, ఎంపీఓ రామకృష్ణ, ఏజీ ప్రభాకర్, ఆర్ఐలు కల్లూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్థల పరిశీలన..

మండలంలోని పెద్దనల్లబల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు దాదాపుగా 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్డీఓ దామోదర్ పరిశీలించారు.

పేదల ఆరోగ్యాలతో చెలగాటం

మణుగూరు రూరల్: పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే సహించబోమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని రాజుపేట గ్రామంలో జరిగిన గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందలాది బొగ్గు లారీ రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామాల నుండి రాకపోకలు సాగిస్తుండడంతో దుమ్ముధూళి ఎగిసిపడి గ్రామస్తులు అనారోగ్యాలకు గురవుతున్నారని, పలువురు శ్వాసకోశ వ్యాధులతో మంచానికే పరిమితమవుతున్నారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి గ్రామాల రోడ్లపై దుమ్ము లేవకుండా నీళ్ల పిచికారీ చేయించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, పట్టణ కార్యదర్శి సుధాకర్, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు తోట రమేష్, నాయకులు రాములు, బాబు, వెంకన్న, సుజాత, రామకోటి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వితరణ

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శుక్రవారం వితరణ అందించారు. మండలంలోని జమ్మిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రమాదేవి, విజయలక్ష్మీ, వీరబాబు, వెంకటేష్ బదిలీపై వెళ్లడంతో ఎంఈవో ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాలకు రూ.35వేల విలువైన ఐరన్ ర్యాక్‌లు, బల్లలు అందించారు. కాంప్లెక్స్ హెచ్ఎం షాహీనా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి బియ్యం..

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాక గ్రామానికి చెందిన పర్శబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా లక్ష్మయ్య కుమారుడు రాధాకృష్ణతో చదువుకున్న 2000–01 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం క్వింటా బియ్యం వితరణగా అందజేశారు. అశోక్, శంకర్, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

మణుగూరు రూరల్ : జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్లను మణుగూరు ఎంఈఓ స్వర్ణజ్యోతి శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు అయిలయ్య, షేక్ మీరాహుస్సేన్, మండల ఉపాధ్యక్షుడు తోట విజయలక్ష్మీ, కోశాధికారి పూనెం నాగేశ్వరరావు, సంఘ సభ్యులు ఇందిర, స్వరూపరాణి, పార్వతి, సునీత, వజ్జా కృష్ణమూర్తి, నర్సింహారావు, వెంకటేశ్వరరెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

ములకలపల్లి: ఆరుగ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలకులు, అమలు చేయకుండా సంబురాలు ఎలా చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ప్రశ్నించారు. ములకలపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వెంటనే హామీ పథకాలను అమలు చేయాలన్నారు. శనగపాటి మోహరమణి, కొమరయ్య, సీతారాములు, చందర్‌రావు, రాజేశ్, సాయి ఉన్నారు.

ప్రణాళికాయుతంగా చదవాలి

దుమ్ముగూడెం: విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదివి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కేపీడీ వరరాజు అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ప్రోగ్రాం నిర్వాహకులు ఇంటూరి భాస్కరరావు విద్యార్థులకు మోటివేషన్ క్లాసును శుక్రవారం నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, అధ్యాపకులు పవన్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పశు వైద్యశిబిరాలకు అపూర్వ స్పందన



శునకానికి ఆపరేషన్ చేసిన వైద్యులు

భద్రాచలంఅర్బన్: మండల పరిధిలోని మోరంపల్లి బంజార, లక్ష్మీపురం గ్రామాల్లో ఈ నెల 1వ తేదీ నుంచి 6 వరకు నిర్వహించిన పశువైద్య శిబిరాలకు అపూర్వ స్పందన వచ్చిందని భద్రాచలం పశువైద్యాధికారి రవీంద్రనాథ ఠాగూర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలం పశు ఆస్పత్రిలో శునకాలను పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు నిర్వహించారు.

అశ్వాపురం: పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం మామునూరు, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని జగ్గారం, ఆనందాపురం గ్రామాలలో శుక్రవారం ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన పశువైద్య కళాశాల అధ్యాపక బృందం, పశువైద్యాధికారులు పాల్గొని 5,173 పశువులకు సాధారణ వైద్యం, గర్భకోశ సంబంధిత వ్యాధులు, చూడి నిర్ధారణ పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహించారు. జీవాలకు, కోళ్లకు వివిధ చికిత్సలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశు వైద్య కళాశాల బృందం సురేష్, లత, అశోక్, సునిల్, చంద్రావతి, జ్యోతి, రాజశ్రీ, శివజ్యోతి, రాజు, శ్రీను, అనుష, వంశీకృష్ణ, విజయభాస్కర్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యప్రకాష్, బాలకృష్ణ, ఆనంద్, సరస్వతి, పర్వీన్, వాసంతి, పశు వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధిపై దృష్టి..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

గుండాల: నియోజకవర్గంలో మారుమూల ఏజెన్సీ గుండాల, ఆళ్లపల్లి మండలాల అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో పర్యటించారు. కాచనపల్లిలో ఆశ్రమ పాఠశాలలో అదనపు గదుల భవన నిర్మాణం, జగ్గుతండా–లక్ష్మీదేవిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం, ఆళ్లపల్లి మండలం అనంతోగు బాలిలక ఆశ్రమ పాఠశాలలో భవనం, కస్తూర్బా విద్యాలయంలో ప్రహరీ, పెద్దూరు– చంద్రాపురం బీటీ రోడ్డులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆళ్లపల్లి మండల కేంద్రంలో ప్రజాపరిపాలన విజయోత్సవ కార్యక్రమంలో హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందన్నారు. ఈ పథకాలతో సీఎం రేవంత్‌రెడ్డి దేశంలోనే రికార్డు సృష్టిస్తున్నారన్నారు. అనంతరం మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతోగు కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజనాలను పరిశీలించారు, విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శకుంతల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఐటీడీఏ డీఈ రాజు, ఏఈ శ్రీకాంత్, పీఆర్ డీఈ రామనాథం, అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య, పడిగసమ్మయ్య, ఎస్కే ఖదీర్, ఎండీ.అతహార్, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎమ్మెల్యే ఆదినారాయణ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జారె

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అన్నపురెడ్డిపల్లిలో గురువారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. కస్తూర్బా బాలికల కళాశాలలో రూ.2.30 కోట్ల నిధులతో నిర్మించనున్న అదనపు గదుల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం వంటకాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించేలా పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రధాన సెంటర్‌లో అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్, ఎంపీడీఓ మహాలక్ష్మి, పాఠశాలల జీఈసీఓ అన్నామణి, ఎంఈఓ ఉండేటి ఆనంద్‌కుమార్, నాయకులు పర్సా వెంకట్, వనమా గాంధీ, వేముల రమణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

మణుగూరు రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పునరావాస గ్రామాలైన కొత్త కొమ్ముగూడెం, కొత్త కొండాపురంలలో సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులకు పండ్ల మొక్కలను మణుగూరు ఓసీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి పంపిణీ చేశారు. ఓపీ మేనేజర్ రాజేశ్వరరావు, ఏరియా పర్యావరణ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది అంబాజీ మధు, పొన్నం వేణు, పర్యావరణ విభాగం సిబ్బంది సతీష్, విజయ్, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

చర్ల: మండల కేంద్రంలో శుక్రవారం ఆదివాసీ యువజన సంఘాల ఆధ్వర్యంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీసెంటర్ మావోయిస్టు పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ముసలి సతీష్, గొంది ముయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

భద్రాచలంఅర్బన్: మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, వారికి ప్రభుత్వం అండగా నిలవాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ.నర్సారెడ్డి కోరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నేడు జరిగే ఆటోల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ఆటో స్టాండ్ల వద్ద ప్రచారం నిర్వహించారు. నాయకులు, సంతోష్, లక్ష్మణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

లైసెన్సులు లేకుంటే చర్యలు

గుండాల: మండలంలోని వ్యాపారులు ప్రతీ ఒక్కరూ ట్రేడింగ్ లైసెన్సులు ఉండాలని, లైసెన్సులు లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లెందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బయట ధాన్యం అమ్మే వారు సెస్ చెల్లించి అమ్ముకోవాలని, సెస్‌తో వచ్చిన డబ్బులతో మార్కెట్‌ను అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందన్నారు. సూపర్ వైజర్ శ్రీనివాసరావు, సిబ్బంది రంజిత్, వ్యాపారులు వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, మంగయ్య పాల్గొన్నారు.

సుదర్శన హోమం

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ) : మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సుదర్శనహోమం నిర్వహించారు. పూజారి గిరిధరచార్యులు ఆధ్వర్యంలో పలువురు దంపతులు హోమ పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పీవీ రమణ ఏర్పాట్లు పరిశీలించారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకుసాగాలని పలువురు వక్తలు అన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంటౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్, దళిత సంఘాల నాయకులు



చంద్రుగొండలో..



చర్లలో..



అశ్వాపురంలో..



భద్రాచలంఅర్బన్: ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి శివనాయక్



అశ్వారావుపేటరూరల్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బూర్గంపాడులో..



అన్నపురెడ్డిపల్లిలో ఎమ్మెల్యే జారె, నాయకులు



దుమ్ముగూడెం: ములకపాడులో..



మణుగూరు టౌన్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



మణుగూరు రూరల్ : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు